





# 6 PERSONS INVOLVED IN FOUR CRORE INSURANCE POLICIES FRAUD ARRESTED

(Capital Information)

**Hyderabad**, May 8 : Rachakonda Cyber Crimes Police busted 4 Crores Insurance Policies fraud, arrested (6) persons including the master mind, Ranga Sai Harsha, an employee of Prominent Private Insurance Company and seized worth of Rs.60 lakhs crime property.

On 21-04-2023 received a complaint from an NRI presently resident of Yapral, Medchal-Malkajgiri dist. wherein he stated that in the year 2012 and 2014, he took two Unit Linked Insurance Policies (ULIP) worth of Rs.40 lakhs with a Private Insurance Company. While taking those policies he has provided his mail ID, i.e. kandala.Kishore@gmail.com and contact number. Due to typographical error, on one policy, instead of given email id, it was registered as kandalacioshore@gmail.com which has been not noticed by the complainant for all these years. Recently when he went to the branch to update his policies details, he was utterly surprised when the insurance company operation team informed him that, on his online email request, his policies were surrendered and an amount of Rs.76,06,562/- credited to account of K.Kishore Kumar, South Indian Bank A/c. No.0246053000019105. As he was not aware of it, he preferred police complaint which was registered as Cr.No.526/2023, U/sec. 419,420 IPC & Sec.66(C,D) of IT Act and investigated into.

During Investigation, the IO collected crucial evidence at the South Indian Bank and in a Jewellery Shop Mehdipatnam where fraudster has purchased Rs.56



Lakhs worth of Gold Coins/Biscuits. Collected CCTV footages and other technical evidence. Based on the evidence the investigating team has identified fake account holder Md.Yaseen Ahmed R/o Bodhan and on 02/05/2023 the team has arrested the said A3) Yaseen and further arrested A4 to A6, sent them for judicial remand and taken police custody. Meantime On 07/05/2023, A1 and A2 were also arrested at Jubilee Bus stand. Secured and admitted the commission of present and other cases.

Generally, Insurance Companies provides their Policy Holders/Customers data to their business executives and fix business targets of reaching the old customers to get new policies or new business. A1-Kosaraju Ranga Sai Harsha, the Key Relationship Manager in insurance company as part of his job he used to access the Policy Holders data. He noticed that, some of the policy holders even after maturity of their policies, they are not claiming policies as the reasons 1). They might have not aware of the date of maturity, 2) Might have died and their nominee were not aware of the policies (Unclaimed Policies, 3). Might be NRIs and others not been in touch with the insurance company since long (High Value but Not Contactable Policies).

By keenly observing the lacunas in online policy surrender system and Banking system, A-1 Harsha finds a way to make big quick money out of it. A1) Harsha with the help of his associate Akshay Kumar @Tony, a Graphic designer, arranges fabricated PAN Cards and Driving Licenses and using them as genuine, they opens Accounts in different Banks on the name of policy holders. Thereafter Harsha uses to update the email and contact details of the policy holder with his fake mail id. He sends policy surrender request to the company and uploads the created bank account details for transfer of surrendered amount. Here Harsha accesses the insurance company operation team's login credentials and updates the customer's profiles from their logins. He stole the login credentials of some of his colleagues by shoulder surfing. When the online request comes ostensibly from the Policy holder's registered email ID, the insurance company without further verification, process it and transfers the amount. After receiving the amounts in the fake Bank Accounts created, the Gang withdrawal,A1-Harsha shares the money to all his associates based on their role and active involvement. Likewise, since 2019 to till now, they have indulged in (19) cases and committed fraud of Rs.4 crores, in all most all these cases either insurance company or original policy holders are not aware of it.

Policy Holders are advised 1)to visit regularly to their Insurance company or Banks, 2) Verify their policies and fund values frequently, 3) To update their profile regularly using registered email and mobile number, 4)to check each mail for any suspicious activity, 5)if noticed inform to their Branch.

If anyone gets defrauded, they need to report Police on toll free number 1930 immediately or log on www.cybercrime.gov.in with all relevant information.

Under the direct supervision and leadership of D.S. Chauhan, IPS, Commissioner of Police, Rachakonda, under the guidance of Smt. Dr.B.Anuradha, IPS, DCP Cyber Crimes and G.Venkatesham, ACP Cyber Crime PS, J.Narender Goud, Inspector and Sri.Parameshwar, Sub-Inspector and their team identified, arrested the accused persons and detected the case.

# Kingpin changed IDs in database

## Illegally noted down login, password of colleagues and used it to change email IDs and passwords of policyholders

ASIF YAR KHAN
HYDERABAD

Six persons including a manager of an insurance company who allegedly duped policy holders by creating their fake credentials were arrested by the Rachakonda Police on Monday.

The arrested persons are Kosaraju Ranga Sai Harsha (27) who works as a key relationship manager in an insurance company, D Akshay Kumar (31), Mohammed Yaseen Ahmed (27), Manyam Prashanth (23), Varakari Achyuth (28) and Anugula Prakash Reddy (27).

The police seized PAN cards, driving licenses, gold weighing 376 grams, cash worth Rs 6 lakh, cheque books, mobile phones, and freezed bank accounts where an amount of Rs 3.49 lakh is deposited.

Rachakonda Commissioner of Police D S Chauhan said that the gang exploited the loopholes in the functioning of the insurance companies and banks and committed the fraud to the tune of Rs 4 crore.

The prime suspect in the case Ranga Sai had illegally noted down the login ID and password of a few of his colleagues and using it changed the email ID and password of the policy holders in the database of the company. He had chosen the policies of NRIs, elderly people or the policies which remained unclaimed for long due to various reasons.

"After changing the email ID and phone number in the records, Ranga Sai with help of his associates sent an email to the insurance company requesting surrender of policy. The company would then send a surrender link and again Ranga Sai would fill in the form and furnish bank details of accounts opened fraudulently in the name of policy holders and take the amount," said D S Chauhan. The fraud came to light after an NRI approached the police and filed a complaint stating that some persons had surrendered his policy and claimed Rs 76 lakh. Following the complaint, the police registered a case and took up investigation.

"During investigation it was revealed the gang had formed a well-oiled network and opened bank accounts in the name of the policy holders using fake documents. Their photographs were replaced in the identity documents furnished to the bank," he said.

The money in the case of the NRI was used for purchasing gold ornaments and used for other purposes. So far during the investigation the police found the gang had cheated around 19 persons. "A few of the victims are elderly persons and also policy holders who passed away and their kin are not aware of the policies purchased by them," said D S Chauhan.



Rachakonda Police Commissioner D S Chauhan addressing the media on Monday.

### Exploiting LOOPHOLES

- Gang targeted persons who are unaware of the maturity of their policies
- Those who passed away and their nominees unaware of the maturity date or policy existence
- NRIs and others who were not in touch with the company for long

### What you should do

- Visit insurance company or banks regularly
- Verify policies and fund values frequently
- Update profile regularly using registered email and mobile number
- Check each email for any suspicious activity
- Inform company if any discrepancy found

ORIGINAL ID
syedasiffarhan@gmail.com

FAKE ID
syedasifarhan@gmail.com

Cases uncovered: 4

Gang was involved in: 19 cases

₹4 CRORE embezzled

Telangana Today

# Gang dupes insurance firm, claims policyholders' amount

CITY BUREAU
Hyderabad

Exploiting loopholes in the banking and insurance sectors, a six-member gang claimed insurance amount of around 19 policyholders by using fake documents.

The kingpin, K Ranga Sai Hasha, works with an insurance company and the gang targeted NRI and senior citizens. Racha konda Commissioner of Police DS Chauhan said the gang studied the loopholes in the insurance company's functioning for a long time before gathering all details available in the database of policyholders who allegedly showed negligence while dealing with the policies.



"The gang created email IDs similar to those of the official email ID furnished by the policyholder for communication with the company records. Then through the fake ID created by them, the gang members sent a mail to the company pretending to be the policyholder and requesting for the surrender of policy and transfer of the amount to their bank accounts," said DS Chauhan.

The gang selected 'High Value but Not Contactable Policies', which had not been verified by the customers for a long time. "Mostly NRIs and senior citizens fail to get their details updated or verify about it with the companies. Such people were targeted mainly by the gang," said the official.

The gang had in fact created fake driving licences, PAN cards and other documents of the policyholders and using it opened the bank accounts. The account details were furnished in the email.

(SEE PAGES 2,3)

# 6 ARRESTED FOR ₹4-CR INSURANCE DIVERSION FRAUD

DC CORRESPONDENT
HYDERABAD, MAY 8

The Rachakonda cyber-crime police said on Monday that they had busted a ₹4-crore worth insurance policies diversion racket with the arrest of six persons.

Police said that the kingpin Ranga Sai Harsha, a relationship manager with an insurance company, and his associate Kosaraju Ranga used to collect the unclaimed money lying in the insurance accounts of policyholders.

Rachakonda police commissioner D.S. Chauhan said Harsha used his associate Akshay Kumar alias Tony, a graphic designer, to create fabricated PAN cards and driving licences. Using these, they opened bogus accounts in different banks on the name of policyholders and claimed the insurance, Chauhan said.

Harsha used to update the email and contact details of the policyholder with his fake mail ID, send policy surrender requests to the company and uploaded the fake bank account details for transfer of surrendered amounts.

Police said Harsha had accessed the login of his employer's operation team and updated the customers' profiles to divert the money to his accounts. Chauhan said Harsha stole the login credentials of some of his colleagues by 'shoulder surfing,' literally looking over the shoulder of the employee.

Police said the accused were involved in 19 fraudulent insurance claims worth ₹4 crore. The policyholders were not aware of fraud. Others arrested were Mohammed Yaseen Ahmed, Manyam Prasanth alias Sai Vutukuri Achyuth and Anugula Prakash Reddy. Police submitted in court ₹60 lakh cash, 38 four-wheelers, 10 fake driving licences. 376 grams of gold worth ₹22 lakh. Police said they had frozen ₹3.49 lakh from the accused accounts and a 4.5 mm air revolver with pellets on Monday.

# ఇన్సూరెన్స్ పాలసీల్లో

# 4 కోట్ల గోల్ మాల్

**హైదరాబాద్, వెలుగు :**
ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీలను దొంగిలిస్తున్న ముఠా గుట్టు రట్టయింది. పాలసీదారుల పేర్లతో, ఫేక్ మెయిల్ ఐడీలతో పాలసీ డబ్బును కొట్టేస్తున్న ఆరుగురిని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.6 లక్షల క్యాష్, రూ.22 లక్షల విలువ చేసే 376 గ్రాముల బంగారం, మూడు కార్లు, ఎయిర్ గన్, పెల్లెట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బ్యాంకు ఖాతాల్లోని రూ.3.49 లక్షలు ఫ్రీజ్ చేశారు. మొత్తం రూ.60 లక్షల విలువైన ప్రాపర్టీని సీజ్ చేశారు. సైబర్ క్రైమ్స్ డీసీపీ అనురాధ, ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి సీపీ డీఎస్ చౌహాన్

- ప్రముఖ బీమా కంపెనీలో ఉద్యోగి నిర్వాకం
- ఫేక్ మెయిల్ ఐడీలతో డబ్బులు కొట్టేసిన రిలేషన్‌షిప్ మేనేజర్
- ఆరుగురు అరెస్ట్.. 60 లక్షల విలువైన ప్రాపర్టీ సీజ్

సోమవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన కొనరాజు రంగసాయి హర్ష (27) సికింద్రాబాద్‌లో ఓ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో రిలేషన్ షిప్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. పాలసీ హోల్డర్లు, కస్టమర్ల డేటాబేస్‌ను హర్ష తన అధీనంలో ఉంచుకున్నాడు. మెచ్యూరిటీ ముగిసిన పాలసీలు, గడువు ముగిసినా క్లెయిమ్ చేసుకోని పాలసీ హోల్డర్లను గుర్తించాడు. దీంతో పాటు పాలసీదారులు మృతి చెందితే ఆయా కుటుంబాలకు చెందిన నామినీలు క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న పాలసీలు, యాక్టివ్‌గా లేని ఎన్ఆర్ఐల పాలసీల డేటాను కూడా సేకరించాడు. పాలసీ చేసిన తరువాత చాలాకాలంగా కంపెనీతో కాంటాక్టులు లేని పాలసీదారులను గుర్తించాడు. ఆన్‌లైన్ పాలసీ సరెండర్ సిస్టం, బ్యాంకింగ్ సిస్టంలోని లోపాలను గమనించాడు. అలాంటి పాలసీలను కొల్లగొట్టేందుకు ప్లాన్ చేశాడు. బోధన్‌లో తనకు తెలిసిన గ్రాఫిక్స్ డిజైనర్ దుప్పలపుడి అక్షయ్ కుమార్ అలియాస్ టోని (31) తో కలిసి హర్ష స్కెచ్ వేశాడు. ఫేక్ పాన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లతో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. వాటితో బోధన్ మండలం రంజల్‌కు చెందిన మహ్మద్ యాసిన్ అహ్మద్ (27), బోధన్‌కు చెందిన మన్యం ప్రశాంత్ (23) లతో కలిసి సౌత్ ఇండియా బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, బంధన్ బ్యాంక్‌లలో ఖాతాలు తెరిపించారు. నగదు విత్‌డ్రా చేసేందుకు ఖమ్మంకు చెందిన ఉటుకూరి అచ్యుత్ (28), మేడ్చల్ జిల్లా అల్వాల్‌కు చెందిన అనుగుల ప్రకాష్ రెడ్డి (27) లతో హర్ష ఓ గ్యాంగును ఏర్పాటు చేశాడు. ఇన్సూరెన్స్ డేటాబేస్‌లో ఉన్న పాలసీ హోల్డర్ల పేర్లతో వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయించాడు. తర్వాత పాలసీదారుల పేరుతో నకిలీ మెయిల్ ఐడీ క్రియేట్ చేశాడు.




స్వాధీనం చేసుకున్న క్యాష్‌ను చూపిస్తున్న సీపీ డీఎస్ చౌహాన్

**పాలసీ హోల్డర్ల డేటాబేస్ తో మాస్టర్ ప్లాన్**

ఇన్సూరెన్స్ కంపెనీ ఆపరేషన్ టీం లాగిన్‌లను రంగసాయి హర్ష యాక్సెస్ చేశాడు. ఆఫీస్ ఉద్యోగుల పాస్‌వర్డ్ లను దొంగిలించాడు. వారి సిస్టమ్‌లో లాగిన్ అయి కస్టమర్ ప్రొఫైల్స్ ను అప్‌డేట్ చేశాడు. పాలసీ హోల్డర్ల మెయిల్ ఐడీ నుంచి క్లెయిమ్స్ కోసం రిక్వెస్ట్ పంపించాడు. ఇలా పాలసీ హోల్డర్ల నుంచి వచ్చే మెయిల్స్ ఆధారంగా ఎలాంటి వెరిఫికేషన్ లేకుండానే కంపెనీ.. పాలసీ అమౌంట్‌ను ప్రాసెస్ చేసి ట్రాన్స్‌ఫర్ చేసింది. ఇలా 2019 నుంచి హర్ష గ్యాంగ్ వరుస మోసాలకు పాల్పడింది. మొత్తం 19 పాలసీలను టార్గెట్ చేసింది. అందులో 14 పాలసీలను కొల్లగొట్టింది. ఇలా కంపెనీ పాలసీ హోల్డర్లకు చెందిన మొత్తం రూ.4 కోట్లు దొంగిలించారు.

**మెయిల్ ఐడీలో అక్షరం మార్చి 56 లక్షలు కొట్టేశారు**

మేడ్చల్ జిల్లా యాప్రాల్‌కు చెందిన ఎన్నారై కిశోర్ సికింద్రాబాద్‌లోని ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ చేశాడు. 2012 , 2014లో రూ.45 లక్షలు విలువ చేసే రెండు యునైటెడ్ లింక్ ఇన్సూరెన్స్ పాలసీలు (యూలిప్) తీసుకున్నాడు. మెయిల్ ఐడీలో అక్షరం తప్పుతో కిశోర్‌కు బదులు కొశోర్ అని పేర్కొన్నాడు. దీంతో కిశోర్‌కు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి ఎన్ని మెయిల్స్ వెళ్లినా ఆయనకు చేరలేదు. ఆయన కూడా ఈ విషయం గమనించలేదు. రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పనిచేస్తున్న హర్ష.. దీనిని గుర్తించాడు. కిశోర్ పేరుతో నకిలీ మెయిల్ ఐడీ క్రియేట్ చేశాడు. తను పనిచేసే కంపెనీకే సరెండర్ మెయిల్స్ చేశాడు. ఇలా కిశోర్ పాలసీ నుంచి రూ.76 లక్షలను తమ ఫేక్ అకౌంట్స్‌లోకి బదిలీ చేసుకున్నాడు.

## గోల్డ్ బిస్కెట్స్ కొని దొరికిపోయారు

పాలసీ నుంచి అమౌంట్ ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించిన కిశోర్ గత నెల 21న రాచకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలోని టీం దర్యాప్తు చేసింది. ఆ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి సౌత్ ఇండియా బ్యాంక్‌లోని యాసిన్ అహ్మద్ అకౌంట్‌లోకి నగదు బదిలీ జరిగినట్లు టీం గుర్తించింది. బ్యాంకు నుంచి మోహిదీపట్నంలోని జువెల్లరీ షాప్‌కు రూ.56 లక్షలు ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ జరిగినట్లు ఆధారాలు సేకరించింది. నిందితులు రూ.56 లక్షలతో గోల్డ్ కాయిన్స్, బిస్కెట్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. బ్యాంకు, జువెల్లరీ షాప్‌లో సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ నంబర్ల ఆధారంగా ఈనెల 2న యాసిన్‌ను అరెస్టు చేశారు. యాసిన్ ఇచ్చిన సమాచారంతో హర్ష, అక్షయ్ కుమార్, ప్రశాంత్, అచ్యుత్, ప్రకాష్‌రెడ్డిలను ఆదివారం అరెస్టు చేశారు. సోమవారం వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇంకెవరైనా ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగుల ప్రమేయం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పాలసీదారులూ.. పారాహుషార్

- పట్టించుకోని పాలసీలే లక్ష్యం
- ఆన్‌లైన్‌లో ఫోర్జరీ డాక్యుమెంట్లు సరెండర్
- 2019 నుంచి ఇప్పటి వరకు 19 ఘటనలు
- రూ. 4 కోట్లు కొట్టేసిన ముఠా
- ఇన్సూరెన్స్ రిలేషన్ మేనేజర్‌తో పాటు ఐదుగురు అరెస్ట్
- ఎయిర్‌గన్‌తో పాటు రూ.60 లక్షల సొత్తు స్వాధీనం
- పాలసీదారులు తరుచూ తనిఖీ చేసుకోండి
- సైబర్‌మోసం జరిగితే 1930 సమాచారం ఇవ్వండి
- రాచకొండ సీపీ, డీఎస్ చౌహాన్



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ, డీఎస్ చౌహాన్

సిటీబ్యూరో, మే 8 (నమస్తే తెలంగాణ) : ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొని వాటి గురించి మర్చిపోయిన వాటిని లక్ష్యంగా చేసుకొని ఆన్‌లైన్‌లో ఫోర్జరీ డాక్యుమెంట్లతో సరెండర్ చేస్తూ రూ.4 కోట్లు దోచేసిన ముఠాను రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన కోసరాజు రంగసాయి హర్ష సికింద్రాబాద్‌లోని ఒక ఇన్సూరెన్స్ కంపెనీలో కీ రిలేషన్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా ఇతడికి పాలసీదారులకు సంబంధించిన వివరాలు అందేవి.

## కాలపరిమితి పూర్తయినవే టార్గెట్‌గా..!

కోసరాజు రంగసాయి హర్ష వద్దకు వచ్చే డేటాలో కొందరు పాలసీలు చేసి, దాని కాల పరిమితి పూర్తయి మెచూరిటీ సమయం పూర్తయినా వాటిని క్లెయిమ్ చేసుకోనివి, కొందరు పాలసీదారులు మృతి చెంది ఉండటంతో వాటిని క్లెయిమ్ చేయకపోవడం, మరికొందరు విదేశాలలో ఉండటంతో చాలా రోజులుగా ఇన్సూరెన్స్ కంపెనీతో సంప్రదింపులు చేయకపోవడం వంటి పాలసీదారుల లిస్ట్‌ను తయారు చేస్తాడు. పాలసీలు సరెండర్ చేసేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అవకాశాలుంటాయి. దీంతో ఆన్‌లైన్‌లో ఇలాంటి వాటిని ఒక ప్రణాళిక ప్రకారం సాయి హర్ష సరెండర్ చేసి, ఆ డబ్బును ఖాతాలో వేయిస్తాడు. ఇందుకు గ్రాఫిక్ డిజైనర్ అయిన నిజామాబాద్‌కు చెందిన దుప్పలపాడి అక్షయ్‌కుమార్ అలియాస్ టోనీతో పాలసీదారులకు సంబంధించిన నకిలీ పాన్, డ్రైవింగ్ లైసెన్స్ కార్డులను తయారు చేయిస్తాడు. వీటిని ఉపయోగించి మహ్మద్ యాసిన్ అహ్మద్, మాన్యం ప్రశాంత్ అలియాస్ సాయిలతో అసలైన పాలసీదారుల పేరుతో సౌత్ ఇండియా బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, బంధన్ బ్యాంక్‌లలో బ్యాంకు ఖాతాలు తెరిపించాడు. అందుకు తనతో గతంలో పని చేసిన ఉటుకురి అచ్యుత్, అంగుల ప్రకాశ్ రెడ్డి సహకారం తీసుకుంటాడు.

## సరెండర్ మెయిల్ పంపించి

బ్యాంక్ ఖాతాలు, కొత్త ఈ మెయిల్ ఐడీలు క్రియేట్ చేసిన తరువాత, ఇన్సూరెన్స్ కంపెనీలో ఆపరేషన్ టీమ్స్‌కు సంబంధించిన లాగిన్‌లోకి వెళ్లి, అక్కడ ఎవరైతే కస్టమర్ పాలసీని సరెండర్ చేయాలని ప్లాన్ చేశారో, వాళ్ల ప్రొఫైల్‌లోకి వెళ్లి నకిలీ ఈ మెయిల్ ఐడీ, కాంటాక్టు వివరాలు అందులో అప్‌డేట్ చేస్తాడు. ఆ తరువాత అందులో పొందుపరిచిన ఈమెయిల్ ఐడీతో పాలసీని సరెండర్ చేయమంటూ, అందుకు సంబంధించిన నగదును ఫలానా ఖాతాలోకి బదిలీ చేయాలంటూ ఈ మెయిల్ పంపిస్తాడు. అయితే అతడి ప్రొఫైల్ ఉండే ఈ మెయిల్ ద్వారానే సరెండర్ మెయిల్ రావడంతో బ్యాంకు అధికారులు ఆ పాలసీని సరెండర్ చేస్తారు. ఆ నగదును నకిలీలు తెరిచిన బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేస్తారు. అనంతరం ఆ ఖాతాలో నుంచి డబ్బు డ్రా చేసి ఎవరి వాటాలు వారు పంచుకుంటారు. 2019 నుంచి ఇప్పటి వరకు 19 ఘటనలలో రూ.4 కోట్లు ఈ ముఠా డ్రా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఘటనలలో పాలసీదారులకు తమ పాలసీలు సరెండర్ అయిన విషయం ఎవరికీ తెలియదు.

## ఇలా బయటపడింది...

యాప్రాల్‌కు చెందిన ఎన్‌ఆర్‌ఐ 2012, 2014లో రూ.45 లక్షల విలువైన రెండు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీలు(యూఎల్‌ఐపీ) తీసుకున్నాడు. ఈ రెండు పాలసీలు తీసుకునే సమయంలో ఒక దాంట్లో తన ఈమెయిల్ ఐడీ పొరపాటున ఒక అక్షరం తప్పుగా పడింది. దీంతో ఆ పాలసీకి సంబంధించిన సమాచారం రావడం లేదు. విదేశాలలో ఉద్యోగాలు ఉండడంతో ఈ విషయం ఆలస్యంగా తెలవడం, బ్యాంకుకు వెళ్లి మార్చేందుకు ఆలస్యమైంది. ఇటీవల తన పాలసీకి సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసేందుకు బ్యాంకుకు వెళ్లి బ్యాంకు అధికారులను సంప్రదించాడు. అయితే మీ పాలసీ సరెండర్ అయ్యిందని, రూ.76,00,562 కిశోర్‌కుమార్ పేరుతో సౌత్ ఇండియా బ్యాంక్‌లో డిపాజిట్ అయ్యాయంటూ ఆపరేషన్ టీమ్ అతడికి చెప్పడంతో ఖంగుతిన్నాడు. దీనిపై రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏసీపీ వెంకటేశం నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ నరేందర్‌గౌడ్ బృందం రంగంలోకి దిగి ఆరా తీసింది. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.60 లక్షల విలువైన నగదు, నగలు, వాహనాలు ఇతర వస్తువులతో పాటు ఎయిర్‌గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పాలసీ దారులు తమ పాలసీలను తరుచుగా ఆరా తీయాలని, తమ ప్రొఫైల్ అప్‌డేట్ చేసుకుంటూ అనుమానిత మెయిల్స్ వచ్చినప్పుడు వెంటనే బ్యాంకులకు వెళ్లి పాలసీల గురించి తెలుసుకోవాలని, సైబర్‌మోసం జరిగితే 1930, సైబర్‌క్రైమ్.జీవోవి.ఇన్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ సూచించారు. ఈ సమావేశంలో సైబర్‌క్రైమ్స్ డీసీపీ బి.అనురాధ, రాచకొండ క్రైమ్స్ డీసీపీ మధుకర్‌స్వామి, సైబర్‌క్రైమ్స్ ఏసీపీ వెంకటేశ్వం, ఇన్‌స్పెక్టర్ నరేందర్‌గౌడ్, ఎస్సై పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# బీమా సంస్థకు బురిడీ.. రూ.4 కోట్లు హాంఫట్

- ఆరుగురు సభ్యుల హైటెక్ ముఠా అరెస్టు
- నిందితుల్లో ఒకరు సంస్థ ఉద్యోగి.. ఇద్దరు మాజీ ఉద్యోగులు

ఈనాడు, హైదరాబాద్: బీమా సంస్థలో పనిచేసే ఓ ఉద్యోగి పాలసీదారుల సొమ్ముపై కన్నేశాడు. స్నేహితులతో కలిసి హైటెక్ మోసానికి తెరలేపాడు. ప్రవాసులు, పాలసీ మెచ్యూరిటీ పూర్తయినా డబ్బు తీసుకోనివారిని గుర్తించి వారికి తెలియకుండా నాలుగేళ్లలో రూ.4 కోట్లు కొట్టేశారు. రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులు ఆరుగుర్ని అరెస్టు చేసి రూ.22 లక్షల విలువైన 376 గ్రాముల బంగారం, రూ.6 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లోని రూ.3.49 లక్షలు, 15. 45 ఎంఎం ఎయిర్‌గన్, పెల్లెట్లు, 10 నకిలీ డ్రైవింగ్ లైసెన్సులు, 14 నకిలీ పాన్‌కార్డులు, 3 కార్లు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సైబర్‌క్రైమ్ డీసీపీ బి.అనురాధ, జి.వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ జె.నరేందర్‌గౌడ్‌తో కలిసి కమిషనర్ డీఎస్ చౌహాన్ వివరాలను సోమవారం వెల్లడించారు.


స్వాధీనం చేసుకున్న సొత్తు చూపిస్తున్న సీపీ చౌహాన్

## చిన్ననాటి స్నేహం.. నేరాల్లో భాగస్వామ్యం

నిజామాబాద్ బోధన్‌కు చెందిన కొసరాజు రంగ సాయి హర్ష (27) ప్రధాన సూత్రధారి. ఇతను ప్రముఖ అంతర్జాతీయ బీమా సంస్థ రిలేషన్‌షిప్ మేనేజర్. బ్యాంకు, బీమా సంస్థల్లో కొన్ని లోపాలపై అవగాహన ఉండటంతో పాలసీదారుల వివరాల్లో కొన్ని మార్పులు చేస్తే వారి సొమ్ము కొట్టేయవచ్చని పథకం వేశాడు. చిన్ననాటి స్నేహితులు.. బోధన్‌కు చెందిన గ్రాఫిక్ డిజైనర్ దుప్పలపూడి అక్షయ్‌కుమార్ అలియాస్ టోనీ (31), ఫుడ్ డెలివరీ బాయ్ మహ్మద్ యాసిన్ అహ్మద్ (27), క్యాబ్ డ్రైవర్ మన్యం ప్రశాంత్ (23)తో జట్టు కట్టాడు. అదే సంస్థలో పనిచేసిన మాజీ ఉద్యోగులు.. ఖమ్మం జిల్లాకు చెందిన వుటుకూరి అచ్యుత్ (28), హైదరాబాద్ అల్వాల్‌కు చెందిన అనుగుల ప్రకాశ్‌రెడ్డి (27) సాయం తీసుకున్నాడు.

## నకిలీ ఖాతాతో లూటీ

బీమా గడువు (మెచ్యూరిటీ) ముగిసినా చాలా ఏళ్లపాటు పాలసీదారులు క్లెయిమ్ చేసుకోకపోవడాన్ని రంగ సాయి హర్ష గుర్తించాడు. బీమా తీసుకునే సందర్భంలో పాలసీదారులు ఇచ్చే మెయిల్, ఫోన్ నంబర్లు మారుస్తాడు. గ్రాఫిక్ డిజైనర్ అక్షయ్‌కుమార్ సాయంతో పాలసీదారుల పేర్లతో నకిలీ పాన్‌కార్డులు, ఓటరు, డ్రైవింగ్ లైసెన్సులు తయారు చేయించేవాడు. ఈ నకిలీ పేర్లతో యాసిన్ అహ్మద్, ప్రశాంత్ బ్యాంకు ఖాతాలు తెరిచేవారు. ఆ తర్వాత హర్ష, అచ్యుత్, ప్రకాశ్‌రెడ్డి నకిలీ మెయిళ్ల నుంచి బీమా సంస్థకు. 'తమ పాలసీ మెచ్యూరిటీ పూర్తయినందున డబ్బు తీసుకోవాలనుకుంటున్నాం' అని సందేశం పంపేవారు. పాలసీదారులు రిజిస్టర్ చేసుకున్న మెయిల్ నుంచి వచ్చిన సందేశాన్ని గుర్తించిన బీమా సంస్థ.. ఎలాంటి తనిఖీలు లేకుండా మెయిల్‌లో ఇచ్చిన బ్యాంకు ఖాతాకు బీమా డబ్బును బదిలీ చేస్తుంది. దాన్ని విత్‌డ్రా చేసి ఐదుగురికి హర్ష పంచేవాడు. ఇలా 2019 నుంచి 19 మంది పాలసీదారులకు చెందిన రూ.4 కోట్లను కొట్టేశారు. సాంకేతిక ఆధారాలతో పోలీసులు ఈనెల 2న యాసిన్‌ను అరెస్టు చేశారు. ఆ తర్వాత మిగిలిన వారిని అదుపులోకి తీసుకున్నారు.

### ఇలా బయటపడింది

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యాప్రాల్‌కు చెందిన కిశోర్ ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థలో 2012, 2014లో రూ.45 లక్షల విలువైన 2 యూఎల్ఐ (యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్) పాలసీలు తీసుకున్నాడు. తన మెయిల్ ఐడీలో ఒక అక్షరం తప్పుగా నమోదైన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన కిశోర్ ఇటీవల వెళ్లి చెప్పడంతో సిబ్బంది చెప్పిన సమాధానం విని విస్తుపోయాడు. తన మెయిల్ నుంచి వచ్చిన రిక్వెస్ట్‌తో రూ.76 లక్షలు అతని బ్యాంకు ఖాతాకు బదిలీ చేశామన్నారు. దీంతో ఏదో మోసం జరిగిందని కిశోర్ రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్పెక్టర్ జె.నరేంద్రగౌడ్ నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేయగా మోసం బయటపడింది.

# వృద్ధులు, ఎన్ఆర్ఐలే టార్గెట్

- కస్టమర్లకు తెలియకుండానే క్లైమ్స్ కొట్టేస్తున్న ఘరానా ముఠా
- కోట్లల్లో మోసం చేసినట్టు గుర్తింపు
- ఆరుగురిని అరెస్టు చేసిన రాచకొండ పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీమా పాలసీలు తీసుకున్న ఎన్ఆర్ఐలు, వృద్ధులతో పాటు పాత కస్టమర్లను టార్గెట్ చేసుకుని వారికి తెలియకుండానే క్లైమ్ డబ్బులను కాజేస్తున్న ఆరుగురు నిందితులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.22 లక్షల విలువగల బంగారు ఆభరణాలు, రివాల్వర్, మూడు కార్లు, 13 చెక్‌బుక్‌లు, రూ.6 లక్షల నగదుతో పాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ తెలిపిన వివరాల మేరకు నిజామాబాద్‌కు చెందిన కే.రంగసాయి హరీష్, డీ.అక్షయ కుమార్, మొహ్మద్ యాసీన్ హైమద్, మాస్యం ప్రశాంత్, ఖమ్మంకు చెందిన వీ.అచ్యుత్, బుద్వేల్‌కు చెందిన ఏ.ప్రకాష్ రెడ్డిలు ఒక ముఠాగా ఏర్పడ్డారు.



ఉపాధి కోసం నగరానికి వచ్చిన రంగసాయి హరీష్ ప్రముఖ బీమా సంస్థలో పనిచేశాడు. కొందరు పాలసీదారులు మృతి చెందినా వారికి సంబంధించిన వ్యక్తులుగానీ, నామినీలు గానీ పాలసీ క్లైమ్ చేసేందుకు రావడం లేదన్న విషయాన్ని గుర్తించాడు. అంతేకాకుండా ఎన్ఆర్ఐ, వృద్ధులు సైతం క్లైమ్ చేయడం లేదన్న గమనించాడు. అలాంటి వారి డేటాను సదరు బీమా సంస్థ నుంచి సేకరించాడు. బీమా కాలపరిమితి తీరిన తర్వాత కస్టమర్ పేరుతో వచ్చే క్లైమ్ డబ్బులను కాజేస్తే ఎవరికీ అనుమానం రాదని, సులువుగా డబ్బులు సంపాదించొచ్చని ముఠా సభ్యులకు వివరించాడు. పథకం ప్రకారం బీమా తీసుకున్న వారి పేరుతోవున్న పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెల్‌నెంబర్లు మార్చి అదే పేరుతో బ్యాంక్ అకౌంట్లు తీసుకునే వారు. ఆ వివరాలతో సంస్థకు మేయిల్ చేస్తున్నారు. మార్చిన వివరాలతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నారు.

ఇదే తరహాలో దాదాపు నాలుగు కోట్ల విలువగల పాలసీలను కాజేశారు. అయితే కొద్ది రోజుల క్రితం ఓ పాలసీదారుడు తన పాలసీ గడువు తీరడంతో క్లైమ్ కోసం సదరు బీమా సంస్థను సంప్రదించాడు. అయితే ఆ డబ్బులు తీసుకున్నట్టు సమాధానం రావడంతో అనుమానం వచ్చి రాచకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ ముఠా సభ్యులు 2019 నుంచి ఇదే తరహాలో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ తెలిపారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నిందితులపై 19కేసులున్నాయన్నారు. బీమా తీసుకున్న కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని సీపీ తెలిపారు. ఎప్పటికప్పుడు మేయిల్స్, బ్యాంక్ అకౌంట్లు చెక్‌చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అనురాధ, ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ జే.నరేందర్ గౌడ్, ఎస్ఐ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.